
గ్రామోద్ధరణ

(స్త్రీ పాత్రలేని నాటిక)



రచన

చక్రధర్, B Sc B Ed

ప్రతులకు

విజ్ఞాన సాహితి

విజయవాడ - ౮

ముద్రణ 1981

వెల రు 4-00

ప్రచురణ
రవీంద్ర బుక్ డిపో
గుడివాడ

అంకితం

గ్రామసీమలలో నివసిస్తూ

గ్రామాభ్యుదయాన్ని కాంక్షిస్తూ

గ్రామోద్ధరణకు పాటుపడే

గ్రామవాసులు అందరికీ

చక్రధర్.

మనవి

ఈ నాటికలోని పాత్రలు కేవలం కల్పితములు ఎవరినీ ఉద్దేశించి వ్రాసినవి కావు దీనిని ప్రదర్శించేముందు నాకు తెలియపరచిన చాల సంతోషం అవసరమైన సలహాలు ఉచితముగా యివ్వబడును ప్రదర్శన వివరములు దృష్టిలో నుంచుకొని మరికొన్ని రచనలను మీముందు ఉంచు అవకాశమును నాకు కల్పించుటకే మీ ప్రదర్శన కార్యక్రమాలను నాకు తెలియజేయవలయునని మనవి చేయుచున్నాను

చక్రధర్

హెచ్చరిక

ఈ నాటికకు సంబంధించిన సర్వహక్కులు నాకు చెంది యున్నవి దీనిలోని మాటలు పాటలు ఏవిధంగానూ ఉపయోగించరాదు వ్యతిరేకించి వ్యవహరించిన వారు నాచే జరుపబడు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలముగా తెలియపరచడమైనది

చక్రధర్.

ప్రథమ, ద్వితీయ ప్రదర్శనలు

'గ్రామోద్ధరణ నాటికను గుడివాడ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కళాశాల నేషనల్ సర్వీస్ స్కీమ్ విద్యార్థులు వారి క్యాంపు ఉత్సవ సందర్భములో ప్రథమ ప్రదర్శనగా భూషణగుళ్ల హరిజన కాలనీలోను, గ్రామోర్గ్ వార్షికోత్సవ సందర్భములో ద్వితీయ ప్రదర్శనగా గుర్తురు యువరాజా హోమియో మెడికల్ కళాశాలలోను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలను పెద్దల ప్రశంసలను పొందియున్నారు ఆ ప్రదర్శనలలో పాల్గొనిన కళాకారులు

పాత్ర	పాత్రధారుడు
శేఖర్	Md నజీరుద్దీన్ I B Sc
సాయి	ఎ G V ప్రసాద్ I B Sc
అయోమయం	K రామలింగేశ్వరరావు II B Sc
గందరగోళం	P రామకృష్ణ Senior Inter
రామయ్య	U S R మోహనరావు II B Sc
వాసు	T రాజారాం I B Sc
దాసు	T లక్ష్మణరావు I B Sc
పిచ్చివాడు	T, R N టాగోర్ II B Sc
శాస్త్రి	T పురుషోత్తమరావు I B A

పాత్రలు - స్వభావములు - వయస్సులు (సం)

శేఖర్ అభ్యుదయ భావాలు [illegible] 22-25

[illegible] 40

[illegible] 22-[illegible]


రావయ్య [illegible] 40-50

[illegible] 1[illegible]-1[illegible]

[illegible] 10-15

పిచ్చివాడు [illegible] బాధవలన [illegible] పాటు మతిని
కూడా పోగొట్టుకొనిన గ్రామవాసి 45-50

శాస్త్రి అంటరానితనంలో జీవిస్తున్నా పరిస్థితుల ప్రభా
వంలో హరిజనోద్ధరణకు ప్రతినబూనిన బ్రాహ్మ
ణోత్తముడు 35-40



గ్రామోద్ధరణ

[తెరవెనుక]

ప్రబోధగేయం

లేవరా! గ్రామవాసి! లేవరా!
ఊదరా శంఖమూ! ఊదరా!

1 నవ్యనవ్య నవోదయం శుభప్రదమగు శుభోదయం
మానవాళి మహోదయం పొంగిపొరలు మనహృదయం
జాతికి సేవలుచేయగ నీతిగ ముందుకురారా
మంచికి మారుగ నిలచి జాతిపేరు నిలుపుమురా ॥లే॥

2 గ్రామవాసులం మనము గ్రామసీమలే మనవి
రామరాజ్యం మనది గ్రామరాజ్యం మనది
గాంధిదండులా లేచి రామదండులా తిరిగి
సత్యాహింసలు అంటూ శాంతివిప్లవం లేప ॥లే॥

3 జాతిపిత బాపూజీ జాతినేత నెహ్రూజీ
శాంతిమాత శాస్త్రీజీ శాంతిమాత మనఇందిర
శాంతి శాంతి మనకాంతి హింస హింస మనవైరి
శాంతి కాంతి దివ్యజ్యోతి అహింసే పరంజ్యోతి ॥లే॥

4 కులమత భేదం వలదు పార్టీకక్షలు వలదు
కయ్యానికి దిగవద్దు నెయ్యంబే మనధ్యేయం
సంకుచితపు భావాలను మనసులోనికి రానీయకు
సమానత్వమనుమాటను మనసునుండి పోనీయకు ॥లే॥

5, ఉత్సుకతో నడుంకట్టి ఉత్పత్తిని సాధించు
జనాభా పెరుగుదలను అరికట్టగ రాముందుకు
ముగ్గురు బిడ్డలు మీరు ముచ్చటగ జీవించి
ఆయువు ఆరోగ్యాలు ఐశ్వర్యాలను పొందుము॥లే॥

6 మాలమాదిగల నెల్ల పూలమాలల నె గాంధి
అంటరానితనంబును అడుగంటింపగ చేయ
శుచి శుభత లేనివా అంటరానివాడంచు
గ్రామోద్ధరణకు నీవు వేగమె ముందుకురారా!॥లే॥

[తెర లేస్తుంది అది గ్రామంలోని రచ్చబండ స్టేజికి కుడివైపునుండి పేపరు (దినపత్రిక) చదువుకుంటూ శేఖర్ వస్తాడు ఎడమవైపునుండి కోటాయి పరుగెత్తుకుంటూ కుడివైపుకు వెళుతూ ఉంటాడు]

శేఖర్ కోటాయి! ఎక్కడికలా పారిపోతావు?

కోటాయి పొలానికి బాబూ!

శే గూడెం విడిచి పాలెం వెళ్ళడం దేనికి?

కో తలదాచుకోడానికి!

శే అదేమిటి కోటాయి?

కో అవును బాబూ! మొన్ననగా మొదలెట్టిన కలరా ఊరిమీదపడి ప్రజలనెత్తురంతా పీల్చేస్తోంది ఇప్పటి కప్పుడే చింతాలు చిన్నబ్బాయిని, పేరిగాడి పెద్ద బ్బాయిని పొట్టన పెట్టుకుంది

శే ఆఁ!

కో, లక్ష్మాయి పెళ్ళాం లచ్చి, కనకాయి పెళ్లాం కనికి కూడా నమ్మకం లేదంటున్నారు బాబూ!

శే ఏమిటి ?
క్రో ప్రజలు కుప్పలు కుప్పలుగా పడుతున్నారు
శే ఆఁ
క్రో మీకీవిషయం తెలియదా బాబూ !
శే విశాఖపట్నం వెళ్ళి వారం రోజులైంది ఈరోజే వచ్చాను పట్నంలో గవర్నమెంటు డాక్టరుగారికి, ఆరోగ్య సిబ్బందికి కబురుచేస్తే బాగుంటుంది (వెళ్ళబోతాడు)
క్రో ఎక్కడికి బాబూ !
శే వాళ్ళదగ్గరకే
క్రో అంతా వాళ్ళని విడిచిపెట్టి వెళ్తుంటే మీరక్కడికి వెళ్తారా ?
శే , అవును కోటాయి ఎవ్వరూ లేకపోతే వాళ్ళగతేంకాను వాళ్ళలా నిస్సహాయతతో నాశనం కావలసిందేనా !
క్రో దానికి మనం ఏంచేస్తాంబాబూ అంతా ఆదేవునిదయ
శే అని ఊరుకుంటే ఎలా చెప్పు గాలిలో దీపంపెట్టి దేవుడా నీదయం అంటే సరిపోతుందా !
క్రో సరిపోకపోతే చచ్చేవాళ్ళకు అడ్డుపడతావా !
శే తప్పకుండాను
క్రో యములోళ్ళను ఎదుర్కొంటావా !
శే నిర్భయంగా
క్రో అంతా విడిచి అగ్గిలో దూకుతావా ?
శే నిశ్చింతగా
క్రో వద్దుబాబూ వద్దు ఎల్లిపోదాం రండిబాబూ !

శే (నవ్వు) వెర్రివాడా! వెళ్ళిపో తేమాత్రం వెంబడిస్తూ
నృత్యంచేసే మృత్యువు జాలితలుస్తుందా? జీవికి
మృత్యువాసన్నమైనప్పుడు ఎక్కడున్నా ఒక్కటే
గాఢ వ్యక్తిని పరీక్షిస్తుంది ధైర్యంగా నిలబడి
శౌర్యంగా ఎదుర్కోవాలిరా నీవుకూడా రా

కో నేనా?

శే అవును

కో బతికుంటే బలుసాకు తినొచ్చు నేను రానుబాబు

శే పిచ్చివాడా! ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని ఎంతకాలం
జీవిస్తావు? తోటి మానవుని ప్రాణం పోతుంటే సాటి
వాడు పారిపోవడమా? ఇంతకన్నా పాపం ఇంకే
మైనా ఉందా? ఆ పాపానికి ప్రాయశ్చిత్తంఉండదు
ఆ ఆత్మకు ఆరాధన ఉండదు ఆ జన్మకు క్షమాపణ
లేదు

కో బాబూ!

శే ఏ జీవి ఆ తాతిగుండెకు జాలిచూపదు

కో బాబూ!

శే ఏ ప్రాణి ఆ కఠినహృదయానికి సానుభూతి కనపర్చదు

కో, బాబూ

శే వెళ్ళిపో పిరికితనము పిరికివాళ్ళను మరీ పిరికివాళ్ళ
నుగా చేస్తుంది పిరికిమందును మరికాస్త సేవించి
పారిపో

కో మీమాట వింటూంటే నాలో మార్పు కల్గుతుంది
ఎప్పుడూ ఎరుగని ఆనందం నాకు కనబడుతుంది

శే: అంతే ప్రతివానికి ఉత్సాహం కలిగించే ఉద్యమాన్ని ప్రవేశపెట్టాలి దానికిగాను నిదురపోతున్న మాగ్రామ ప్రకృతిని మేల్కొల్పాలి అణగివున్న ఆవేశాలను పైకి పొంగించి అంతులేని అగచాట్లను అట్టడుగున పాతిపెట్టాలి కులగోత్ర భేదం లేకుండా అంతా కలసి మెలసి పనిచేయాలి జాతిమత విభేదం లేకుండా ఒకరికొకరు సన్నిహితంగా సంచరించాలి

కో: అనుకోవడమే కాని అది నిజవాకము అవుతుందంటారా బాబూ ?

శే: ఆచరణలో చేసి చూపించితేగాని నీ అనుమానము తీరదు

కో: అసలు మీరు మా గ్రామానికి రావడం నాన్నగారికి తెలిస్తే అగ్గిమీద గుగ్గిలమైపోతారు మాతో మీరు మాట్లాడటమే ఆయనకు గిట్టదు పైగా మాకు సేవ చేసి సహాయం చేయాలనుకుంటే మీరంతట మీరు కష్టాలను కొని తెచ్చుకున్నట్లవుతుంది బాబూ

శే: మరేం ఫర్వాలేదు

కో: అదికాదు బాబూ మేము అంటరానివాళ్ళమని మాలమాదిగలను అంటుకుంటే మహాపాపాలు చేసినట్లేనని అనుకునే మీ నాన్నగారు

శే: మా నాన్నగారు ఒక్కరే కాదు కోటయ్య, అలాంటి వారు చాలామంది ఉన్నారు ఈ సమాజంలో బూజుపట్టిన పాతభావాలను వారి మనసులనుండి పారద్రోలాలి మాలమాదిగలను పూలమాలలన్న

బాపూజీ బోధనలను ఆచరణలో పెట్టాలి 'అంట రానితనాన్ని నిర్మూలించాలి' ఆలా అంటే వినాయకుని ఎంతో మేలు అన్న మహాత్ముని సందేశం ప్రజా నీకానికి బోధించాలి

కో ఏమో బాబూ ? అదింతా నాకు తెలవదు మీ వెనకాల ఉంటా మీరేంచెయమంటే అదిచేత్తా ఆదరం ఒక్కటైతే సంపాదించాను

శే అయితే రా వెళ్దాం (ఎడమవైపుకు వెళ్తారు)

(కుడివైపునుండి అయోమయం, గందరగోళం వస్తారు)

గంద ఇట్లా ఐతే కలరా ఉంటే మన పని ఇక ఎల్లాగురా చచ్చేది ?

అయో అంతా అయోమయంగా ఉందిరా ఓకేయ్ ! మా నాన్న నిన్ననగా చచ్చిపోయాడు స్మశానానికి తీసుకెళ్ళకుండా అక్కడే ఉంచితే ఎల్లాగురా ?

గంద ఏడ్చినట్టే ఉంది స్మశానానికి తీసికెళ్ళితే మీ నాన్నతోపాటు నీవుకూడా పరలోకానికి పాస్‌పోర్టు పుచ్చుకుంటావు ఆదెబ్బతో నీమాట నాకువినిపించదు నీముఖము నాకు కనుపించదురానాన్నా

అయో నేను వెళుతూ నిన్ను వదలిపెడతానటరా ఎక్కడి కెళ్ళినా మనిద్దరము ఒకటిగానే ఉండాలిరా

గంద చచ్చాం పో అందుకే అన్నారు తోటిపెనుగు లేనిదే రాచపీనుగు కదలదని ఇంతకూ మీనాన్న చచ్చిపోతూ ఏమన్నా ఇచ్చిపోయాడట్రా

అయో ఇచ్చిపోతే చచ్చిపోతేమాత్రం ఏరా ఏమీలేదు కనకనే ఈ విడుపు

గంద చివివేయకురా నాన్నా నేనుండగా నీకొచ్చే ఇబ్బంది ఏమీ లేదురా

అయో అనకనే అట్టట్టా బ్రతికున్నా

గంద లేకపోతే ?

అయో ఎప్పుడో చచ్చిపోయేవాణ్ణిరా !

గంద అంగకేరా నిన్ను అయోమయం అన్నాడు నువ్వు చావాలనుకుంటేమాత్రం యమలోకంలో నీకు చాలీ ఉండొద్దటా

అయో యమలోకానికి ఎవడెళ్తాడురా వెళితే స్వర్గానికే వెళ్ళిగానీ

గంద స్వర్గానికి వెళ్లాలంటే (గాంధీ సీసా తీస్తాడు ఇద్దరూ త్రాగుతారు) ఒరేయ్ ! అయోమయం

అయో ఏమిటిరా గందరగోళం ?

గంద ఇవ్వాళ నిషా నషాళానికంటిందిరా

అయో అందుకే బలే హుషారుగా ఉందిరా

గంద హుషారుగా ఉండకపోతే ఉల్లిపాయలా ఉండ చుట్టుకుని ఉంటామట్రా (ఎడమవైపునుండి రైతు రామయ్య వస్తాడు)

రామ కలరాతో ఊరంతా అల్లకల్లోలంగా ఉంటే తప్ప త్రాగి తందనాలాడుతున్నారట్రా ఒరేయ్ ! గందరగోళం ! మీనాన్న వెంకటేసుకు వాంతులు ఆరంభమయినాయిరా

గంద మంచిది
రామ కళ్ళు తిరుగుతున్నాయంటూ మనిషి మెలికెలు తిరిగి పోతున్నాడురా
అయ్యో అయితే మరీమంచిది
రామ కలరా తగిలింది గనుక ఎవ్వరూ ఆ వైపుకు వెళ్ళడం లేదురా
గంద ఎందుకు వెళ్ళడం? వెళ్ళకూడదనేగా ఇక్కడున్నాం
రామ మీ ఆవిడ అంజమ్మ ఘోరంగా ఏడుస్తోందిరా
గంద అదెప్పుడూ ఉండేదే ఇవ్వాళ కొత్త ఏముంది పాత పాటేగా దానిముఖాన నవ్వు నా జన్మలో ఎప్పుడూ చూడలేదు
అయ్యో మా ఆవిడ అందాలుకూడా అంతేగా ఎప్పుడూ సినిమాలో సూర్యకాంతంలా చురచురలాడుతుంది అందుకే నేను చరచర వచ్చేశాను
గంద అసలీ ఆడజాతి అంతా అంతేరా
రామ ఆటచేతకాక మద్దెల ఓడు అన్నట్లుగా ఉందిరా మీ వ్యవహారం ఉన్న ఆ సీకాసా మట్టిపాలు చేశారు
అయ్యో అంతేనా పెళ్ళాం మెళ్ళో పుస్తెకూడా పూర్తి వేశాను
గంద మీ ఆవిడ ఊరుకుందటరా?
అయ్యో చూస్తే ఊరుకుంటుందటరా అగ్గిబరాటా అవుతుంది ఆ దెబ్బతో మనం బుగ్గిపాలు కావలసిందే
గంద మరెట్లా తెచ్చావు?

అయో మత్తుమందులోనిండిన మెత్తని లడ్డు యిచ్చాను ఐస్‌క్రీములా అయిసయి గుటుక్కున మింగేసింది కళ్ళు తేలేసి ఒళ్ళు తెలియక పడుంది మొగ్గాది చెల్లిన లాగేసి భళ్ళున తెల్లవారేసరికి మార్వాడీపరం చేశాను

గంద దానితాలూకు సొమ్ముతో ఒకటోనంబరు బ్రాందీ వచ్చింది వారెవా! ఒకేయ్! అయోమయం!

అయో ఏమిటిరా గందరగోళం?

గంద రేపటివంతు నాది ఈరోజు సాయంత్రానికి ఇల్లు తాకట్టుపెట్టుకని షావుకారు జగన్నాథంగారు డబ్బు యిస్తానన్నారు

అయో ఏ జగన్నాథంగారూ? ఆ గంపావలా వడ్డీ జగన్నాథంగారా?

గంద ఆయనే మహానుభావుడు! పొద్దున్నే లేచి ఆయన పటాను దణ్ణంపెడితే మంచిది వడ్డీ ఎక్కువయినా అనుకున్న టైంప్రకారం పైకం అందజేస్తాడు

అయో అవును అయన అనేకసార్లు అన్నాడు మీలాంటి వారి క్షేమంకోసం మా సింహద్వారాలు రాత్రింబవళ్లు తెరిచే ఉంటాయని

గంద ఆయనసింహద్వారాలు తెరిచేవుంటాయి మనసింహద్వారాలను మూసేసి తాళంమీద తాళంబిగిస్తాడు

రామ ఓరి దుర్మార్గుల్లారా? అలుబిడ్డలను ఆకలితోమాడ్చి చంపుతూ వారి కష్టాన్ని తినడమే కాకుండా మానవతుల అమూల్యమైన మాంగల్యాలనుకూడా తెగ తెంపులు చేయడానికి పూనుకున్నారా తాత,

తరం తరాలు సంపాదించిన భూమి పుత్రులాగా పంచివి
శ్రీవారి తాతల్ని సైన్యానికి సిద్ధమయ్యారన్నమాట
పరమదాతాభూములు

(పడమటవైపు నుండి శేఖర్ వస్తాడు)

శే హా హాయ్

రా శేఖర్! గంధగోళం రాన్నా కొంపకొల్లు

శే తుదమట్టులో ఉన్నావే

రా ఆఁ

శే అవును ప్రజానీకమంతా ఆహ్లాదిస్తున్నారు కలలా విలయంగా విజృంభించింది పెద్దవాళ్ళ రక్షణకోసం పట్నానికి మనిషిని పంపాము పాలానికి వెళ్ళి చిన్నవాళ్ళను గాని తీసుకురా (రామయ్య వెళ్తాడు వడివడిగా) ఒరేయ్! గంధరగోళం?

గంధ ఏం ఏం కావాలి?

అయో ఒకసారి గ్రాంధీ కావాలి!

గంధ (త్రాగి) వావేవా! కమ్మని కలలు, తియ్యని తలపులు వస్తున్నాయిరా

శే (ఆశ్చర్యంగా చూస్తాడు)

గంధ అలా చూస్తావేం! అనుభవిస్తేనే ఉంది ఆనందం (సీసా ఇస్తూ ఉంటాడు శేఖర్ చెంపపై కొడతాడు సీసా క్రిందపడుతుంది గంధరగోళం సీసాకోసం క్రిందకు వంగుతాడు చేయిపై శేఖర్ తొక్కుతాడు జుట్టు పట్టుకొని పైకిలాగుతూ చూస్తుంటాడు) (భయంగా) శేఖర్!

శే మత్తు వదిలిందా ?
గంద ఎ్రాత్రిగా
శే ఎక్కడికిక్కన తండ్రిని రక్షించకుండా దిక్కుపిల్లలా
పంచరిస్తున్నావా ?
గం ఆ
శే కన్నతండ్రి కాటికి కాళ్లుచాస్తుంటె కులాసాగా తాగి
తూలుతున్నావా ?
గంద శేఖర్ !
శే కలరామాట అటుంచి నీలాంటి పుత్రున్ని కన్నందుకు
కుమిలి కృళ్ళి కృంగి నశించిపోవడానికి సిద్ధంగా
ఉన్నాడు
గంద నాన్నా ! (వెళ్ళబోతాడు)
శే ఆగు !
గంద (ఆగుతాడు)
శే ఎక్కడికెడుతున్నావ్ ?
గంద మా నాన్నదగ్గరకు
శే ఏం చేస్తావ్ ?
గంద ఒత్తిక్షించుకుంటాను
శే ఏవిధంగా ?
గం ఇంకెప్పుడూ పాడుపనులు చేయనని ప్రమాణం
చేస్తాను రాక్షసిగా మారినందుకు క్షమించమంటాను
శే నీలో పూర్తి పరివర్తన వస్తే మీ నాన్న బ్రతుకు
తాడు ఆ మార్పుకోసమే ఎదురుచూస్తున్నాడు
కన్నతండ్రిని కాపాడుకోలేని కుమారునికంటె కకీన

రాజా మేలు వెళ్లి (శాన్తైపక వెల్తా,
ఒసేయ్! ఉద్యోమయం?

అయ్యో ఎవరూ నువ్వు?

శ్రీ నీ కోటివాణ్ని

అ అంటే

శ్రీ నీ సాటివాణ్ణి

అ అయితే నాతో పాటు తాగగలవా

శ్రీ లేదు

అ తూగగలవా?

శ్రీ అదీ లేదు

అ వాగగలవా

శ్రీ అసలే లేదు

అ అయితే నువ్వు ఎన్కెట్ పనికిరావు పో

శ్రీ ఎక్కడికి?

అ ఇంట్లోకి

శ్రీ ఇంట్లోకా!

అ అవును ఇంట్లో కూర్చొని వంటచేస్తూ ఉండు నేనలా అంగడిలోకి వెళ్ళి అరగ్లాసు వేసుకొస్తా (వెళ్ళబోతాడు)

శ్రీ ఆగు

అ (ఆగుతాడు)

శ్రీ ఇలారా

అ (వస్తాడు)

శ్రీ నిషా నిషాళాని కెక్కిందా

అ ఓ

శే కైపెక్కి కళ్ళు బైర్లు కమ్మాయా ?
అ ఓహో !
శే దిమ్మెక్కి తల తిరుగుతోందా ?
అ ఓహోహో !
శే (విగ్రంగా) అయోమయం
అ (తేరుకొని) శేఖర్ !
శే చివరికి పశువులా తయారయ్యావన్నమాట
అ వాడే వాడే ఆ గందరగోళమే
శే ఏమిటి వాడు ?
అ వాడు గందరగోళం చేసి త్రాగమంటె త్రాగాను
శే వాడు గడ్డితినమంటే తింటావా ?
అ అదెలా చేస్తాను
శే గంగలో మాకమంటే దూకుతావా ?
అ మూకితే మంచిదేగా పుణ్యమొస్తుంది
శే తెల్లారిలేస్తే పాపంచేసే నీకు పుణ్యమెలావస్తుంది అనుక్షణం అన్యాయాలు జరిపించే నీకు న్యాయం యొక్క విలువ ఎలా తెలుస్తుంది అడుగడుగున అవినీతితో సంచరించే నీకు నీతియొక్క ఖ్యాతి ఎలా తెలుస్తుంది ఈ అశాశ్వతపు ప్రపంచములో శాశ్వతమైనవి నీతి ఖ్యాతి ఆ అమూల్యమైన ఆయుధాలను పొందాలంటే అపూర్వమైన పుణ్యం పొందాలి అందరి గౌరవం సంపాదించాలి
అ డబ్బులేదుగా

గ్రామోద్ధరణ

శే డబ్బు ఖర్చెట్టి కొనక్కర్లేకుండే రాము పుణ్యం మంచిపనులు చేస్తే వస్తుంది

అ ఓ తప్పకుండా చేస్తాను

శే అయితే మీ నాన్నగారి అంత్యక్రియలు జరపటానికి వెంటనే వెళ్లు

అ (వెళ్తూ ఉంటాడు)

శే ఆ తేగాదు నీ మద్యశానం చూసి కుములుతున్న నీభార్య దురవస్థను, దీనావస్థను రూపుమాపు ఇంకెప్పుడూ త్రాగనని ఆమెతో చెప్పు

అ అలాగే మరయితే త్రాగకుండా పేకాడుకోవచ్చుగా

శే ఓరి అయోమయం అలా చేస్తే నీవు సంపాదించిన పుణ్యమంతా పాపమవుతుంది నీ శ్రమ అంతా వృథా అయిపోతుంది నీవు బ్రతికినా చచ్చినవానితో సమానం

అ ఏం మాట్లాడలేనా ?

శే నీవు మాట్లాడిన నీమాటలు ఎవ్వరూ వినరు

అ మా ఆవిడకూడా వినదా ఓ మరిచాను మా ఆవిడ మా నేనే [illegible]గా

శే నీవు త్రాగకుండా పేకాడకుండా ఉంటే నీమాట వింటుంది

అ, అయితే ఇప్పుడే వెళ్తా ఇంకెప్పుడూ త్రాగను, పేకాడను అని చెప్తా (ఎడమవైపుకు వెళ్తాడు కుడివైపునుండి రామయ్య వస్తాడు)

శే బాబాయి! మాష్టరు గారేరీ?

రా పాలెంలో మహాచికము తీవ్రరూపంతో చెలరేగు తుంది శేఖర్! ఆక్టరు సహితం రోగులదగ్గరకు వెళ్ళానికి వెనుకంజ వేస్తున్నాడు కనీసం ఆయనను ప్రోత్సాహం చేవారుకూడా లేకుండా పోయారు ఆబాల గోపాలం హాహాకారాలు చేస్తున్నారు

శే ఆంటురోగాలతో ఆర్థిక యిబ్బందులతో అహర్నిశలు ఉణగిపోతున్న అసహాయులకు సహాయము చేయుడం బాధ్యతని తెలిసినవారుకూడా నిరుత్సాహముతో, నిస్పృహతో వెనకడుగు వేయడమా?

రా అవును శేఖర్ సహజంకాని వాతావరణం వెన్నంటుతూ అందరినీ ఆహుతి చేయడానికి సిద్ధమవుతూ ఉంటే ఎవరు మాత్రం ఏంచేయగలరు? అంతా ఆ దైవ నిర్ణయం విధివ్రాత తప్పించటం ఎవరితరమౌతుంది

శే దేవుడిమీద భారంవేసి ఊరుకోవడమేనా? మన దేవుళ్లాటలుగా ఉండాలిగా

— మానవ శ్రేష్ఠమైన ఈ కర్మను మానవజన్మ అనుభవించాలిసిందే

= అపడను అష్టకష్టాలొచ్చేసరికి అందరికి ఇలాంటి మెట్ట వేదాంతాలు పరిపాటి అయినాయి

రా పరిపాటి కాకపోతే గ్రహపాటులు మార్చగలవా?

శే ప్రయత్నించకపోవడం పొరపాటు కదూ

రా నారుపోసినవాడు నీరుపోయకుండా ఉంటాడా? అన్నింటికీ ఆ మేఘశ్యాముడే ఉన్నాడు లలాట ఫలితం ఎలాఉంటే అలా జరుగుతుంది

శే: అని మూగనోముపట్టి ముసలమ్మలా కూర్చుంటే భావిజీవితం భగ్నం కాదూ

రా: అని పతివ్రత నత్తినవేషంగా పరుగులు తీస్తే ప్రస్తుత జీవితం పాడుకాదూ

శే: పాడయేవరకైనా ఇతరులు పాలుకాకుండా మానాలిగా?

రా: ఏమా శేఖర్! మాటలు బాగా నేర్చావు

శే: అవును బాబాయ్! అగాధంలోపడి అల్లాడే మానవుణ్ణి రక్షించేటప్పుడు కాక మన నిస్వార్థాన్ని ఎప్పుడు ఉపయోగిస్తాము? నడిసముద్రంలో కొట్టుకుపోయే సహచరుణ్ణి కాపాడేటప్పుడు కాక మన నిస్వార్థాన్ని ఎప్పుడు అమలుపరుస్తాము? పెనుతుఫానను అణుమాత్రం తట్టుకోలేని బీదప్రజానీకాన్ని పోషించేటప్పుడు కాక మన నిస్వార్థాన్ని ఎప్పుడు వినియోగిస్తాము!

రా: నిజం శేఖర్ నిజం నీమాటను అనుసరిస్తే సరియైన బాట లభిస్తుంది ఆ బాటనంటి ప్రయాణము చేస్తే జీవితగమనము సునాయాసంగా సాగిపోతుంది

శే: సర్వప్రజ స్వేచ్ఛగా స్వర్గధామంలో సంచరించవచ్చు బాబాయ్!

రా: కాని ఎంతమంది నీతో ఏకీభవిస్తారూ అని ఎంత వరకు నీ దీక్ష ఫలిస్తుందీ అని మంచిచేసేవాణ్ణి కూడా విమర్శిస్తుందిగా ఈ లోకం

(కుడివైపునుండి శాస్త్రులు ప్రవేశం)

శా కలికాలమండి! కలికాలం!

రా కలరావచ్చి చచ్చాకే కలికాలమంటారేమిటండీ

శా అవునండి పాపం పెరిగిపెరిగి దండిగా పండి, ఎండి
పోయి ఎక్కువగా ఉందని

శే అంతా ఎక్కువైతే మీరు ఒంటరిగా ఒంపెలా తీసుకు
తారటండి

శా ఇలా అధిక తెలివితేటలు ఎక్కువైతే అంతా అంతం
కాక మరేముంటుందండీ

శే కనీసం మీలాంటి సోమరిపోతులైనా ఉంటారుకదండీ

శా శేఖర్! ఏమిటా ప్రేలాపన?

శే శాస్త్రీ ఏమిటా ఆలాపన?

శా ఏమిటోయ్! ఎదుటవానిని చూచి ఓర్వలేని నీబాధ

శే ఎందుకోయ్! ఎంగిలిమెతుకులకోసం ఎగబ్రాకే నీ
గాధ

శా కుక్కలా కూయకు

శే నక్కలా నటించకు

శా వ్యవహారం ముదిరి మారిపోయింది

శే కాలచక్రం చెడి మారిపోయింది

శా తలతిరిగితే సరి

శే మెడ నరికితే సరి

శా , ఆ బాపతే చెరువుగట్టున పడి ఏడుస్తున్నారు

శే వెళ్ళి ఓదార్చలేకపోయారూ?

శా ఏమిటా వాగుడు?

శే ఎందుకా మొరుగుడు?

శా రామయ్యగారూ విన్నారా ఎవరు మోసగేది ?

రా ఎవరు మోసగాడో చెప్పడం కరవవు కదండీ అందరు చేత ఎవరికీ ఏ గొడవ లేదు కాని కాలయాపనమాత్రం తప్పదు పద శేఖర్ పద (ఎడమవైపుకు వెళ్తారు)

శే వెళ్లేముందు ఒక్కసారి హెచ్చరించడం మంచిది

శా ఏం అలా సెలవిచ్చారు ?

శే గొప్పవారు కదండీ మీ పేరు ఊరూరా పాకిపోతోంది

శా సంతోషం

శే మీరు చేసే పనులకు మీరు సంతోషించకపోతే మరెవ్వరు సంతోషిస్తారు

శా బాగా చెప్పావు

శే చెప్పడంలో ఏముంది ? నలుగురికీ తెలియవస్తే ఉంది

శా ఏమిటి ?

శే మీ బడాయి

శా అందుకా ఈ లడాయి

శే ప్రజాసేవకుణ్నంటూ చంకలు ఎగురవేసుకుంటూ ప్రజలను దోచుకోవచ్చుననుకున్నావా ?

శా మతిపోయినట్లుంది

శే తేరతిండి తెగతింటుంటే మతిపోకేం చేస్తుంది

శా ఓహో! అలాగా !

శే పరులసొమ్ము మేసేవాళ్ళకే ఇలాంటి సీటూ, గోటూ

శా (బిగ్గరగా) శేఖర్ !

శే నలుగురిసొమ్ము నరనరాలకెక్కింది అందుకే క్షణం కోపం, తక్షణం తాపం

రా ఆ

శ్రే వరదబాధితుల సహాయార్థమని చందాలు వసూలు చేసి వాళ్ళ నోట్లో మట్టికొట్టి ముత్యాలమూట కట్టడ మనుకన్నావా?

రా నోక్ర్మయ్

శే ఇంతకాలము నోరుమూసుకున్నాము కాబట్టి నీమోసం సాగింది

శా ఇకమీదట?

శే దేవుని మాన్యములోని ఒక్కగింజకూడా ఇక ఇంటికి వెళ్ళడానికి వీలులేదు

శా అలా ఆజ్ఞాపించడానికి నీవెవరివోయ్?

శే ఆ ధాన్యాన్ని అనుభవించడానికి నీవెవరివోయ్?

శా అహోరాత్రులు దైవాన్ని ఆరాధిస్తూ కలకాలము నుంచి కన్నతండ్రిలా కొలిచే నాకు ఆమాత్రంహక్కు కూడా లేదేం?

శే లేకేం నేటివరకు జపతపాలతో అవివేకుల ఆస్తిని వివేకంగా వశం చేసుకోవాలని ఉబలాటపడ్డావు, ఉపక్రమించావు కొంగజపాలతో కష్టజీవుల కష్టాన్ని సుఖంగా సేకరించడానికి కలలు కన్నావు వలలు పన్నావు దేవునిసొత్తును దుష్టబుద్ధితో దోచుకోవాలని మంత్రాలు చదివావు తంత్రాలుచేశావు పాపపుపనులకు పూనుకోరాదని ప్రత్యక్షంగా ఉపన్యసించావు పరోక్షంగా విసర్జించావు

శా నాగురించి బాగా తెలుసుకున్నావ్

శే ఆ రోజురోజుకీ నీబుద్ధి ఎంత అద్భుతంగా వికసించి పరిమళిస్తుందో అందరూ తెలుసుకుంటున్నారు
(కోటాయి కొడుకు దాసు కుడివైపునుండి వస్తాడు)

దా శేఖర్ బాబూ! శేఖర్ బాబూ!

శే ఏం దాసూ (భుజంమీద చేయివేస్తాడు శాస్త్రి ముక్కుమీద వేలువేసుకుంటాడు)

దా మానాన్న ఏడి బాబూ?

శే, ఏం ఎందుకు?

దా మా అమ్మకు జ్వరం మండిపోతోంది చర్మము మీద చిన్నచిన్న పొక్కులు కనిపిస్తున్నాయి మశూచికము అని అనుమానిస్తూ ఎవ్వరూ రావడంలేదు నాకు భయంగావుంది

శే డాక్టరుగారిని తీసుకొని నేను మీ ఇంటికి వెళతాను కాని నీవు, గూడెంవెళ్లి నాన్నను తీసుకురా (కుడివైపుకు శేఖర్ వెళ్ళబోతాడు ఎడమవైపుకు దాసు వెళ్ళబోతాడు)

దా అలాగే బాబు

శా కలికాలమండ! కలికాలము మూల ఉండవలసిన మాలవాణ్ని చంకనెక్కించుకుంటే కాలం మారకేం చేస్తుంది? కలరా మశూచిలాంటి అంటువ్యాధులు అంటకుండా ఎలా ఉంటాయి?

శే ఛీ! శకునపక్షి! (కుడివైపుకు వెళతాడు)

శా ఆ ఆ (ఎడమవైపుకు తిరిగి) ఒరేయి! అబ్బీ! ఇలా రారా!

దా అరేయ్ ఒరేయ్ అంటున్నావు మంచిగా, మర్యాదగా మాట్లాడటం మంచిది

శా ఏరోయ్! ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా ?

దా దేవునిపూజ అంటూ దేవునిసొమ్ము దోచుకునే దొంగతో

— అందరికీ పాకింది

దా ఈరోగం అంటురోగులనుమించిన రోగం కదండీ

శా ఆఁ

దా అవునండి కళ్ళుపోతాయంటూ ఎదుటివారికళ్లుమూసి చేసే వ్యాపారం కదండీ

శా పళ్ళు రాలగొడతా

దా ఒళ్లు జాగ్రత్తగా కాపాడుకో

శా ఓరి కుంకవెధవ అంతవరకూ వచ్చిందీ వ్యవహారం

దా కొద్దిరోజుల్లో నీస్థితి మారి కైపెక్కిన నీ కళ్ళకు కన్నీరే గతి అవుతుంది

శా ఏమిటో మీరంతా చేసేది ?

దా 'రా' అంటున్నావ్ జాగ్రత్త

శా ఓరి వెధవ

దా పోరా భడవా

శా నీ బాబుకుచెప్పి నీ జాతర చేయించుతా

దా ముందు నీబాబుకుచెప్పి నీ జాతర చేయించుకో

— ఆఁ ఆఁ నోరు తెస్తాడు

శా తెమిం ఎలా నోరు తెరిచావే ఏ ముత్యాన్ని మిం గాలవి బా బా (ఎముదవైపుకు వెళతాడు)

శా - ఈకాలపు స్త్రీలకు భయం భక్తి రెండూ లేవు, కలికాలము (దాసు వెళ్ళినవైపు మాస్తుంటాడు కుడి వైపునుండి వాసు వస్తాడు)

వా కలికాలంగారూ

శా ఈ పిడుగెవరు ?

వా మనమేనండి

శా అంటే ?

వా శేఖర్ బాబుగారి చిట్టితమ్ముణ్ణి

శా ఓహో! ఆయన తాడినిశంతే నీవు మొవ్వను తన్నేట్లున్నావే

వా బువ్వపెట్టకపొతే మా అవ్వనుకూడా తంతానండి

శా మీ అన్నకు తగిన తమ్ముడివిరా

వా మీకు మాట్లాడటమే చేతగాదండి

శా నాతకు దగ్గులు నేర్పేటట్లున్నావేరా ?

వా అదిగో మళ్ళా ?

శా ఏమిటాది ?

వా 'రా అని అనకూడదు తప్పుకదూ

శా నాకు తప్పొప్పులు నీవటా నేర్పేది ?

వా పెద్దవారు పిన్నలుగా మారినప్పుడు బుద్ధిమంతులయిన పిన్నలే పెద్దలుగా మారవలసివస్తుంది

శా అప్పుడు పిన్నల మీద పెద్దపెద్ద బాధ్యతలు పడతా యేమో ?

వా తప్పకుండా చేస్తాం

శా ఏమిటా నీవుచేసేది ?

వా శాస్త్రిగారూ! ముందు ఆ 'శా' కొట్టివేయండి
శా మొత్తానికి నీవు అఖండుడివే!
వా మీకంటెనే సరేగాని, మా అన్నయ్య ఇటు వచ్చా రాండి?
శా నాకు తెలియకడుగుతాను మీ అన్నయ్యేరు నన్న కాపలా పెట్టావా?
వా ఆఁ ప్రొద్దస్తమానము ఇక్కడే ఈ గ్రామ రచ్చబండ మీద తిష్ట వేసుకని కూర్చొని అందరి జాతకాలు చూస్తుంటారుగా ఎవరెటువెళ్ళిందీ మీకు తెలుస్తుందేమోనని
శా అయితే మీ అన్నయ్యొ ఒక్కడినేకాకుండా అందర్నీ కాపలాకాస్తున్నానటావ్
వా అని నేనన్నానటండీ
శా అంటే డొక్క చీల్చమూ
వా చచ్చిన తర్వాతా? బ్రతికుండగానేనా?
శా చచ్చినతర్వాత స్మశానములో పీక్కుతినేవి నక్కలు
వా అయితే బ్రతికుండగానే మీరుపీక్కుతింటారన్నమాట
శా ఓరి ఫుండాకోర్ తిని కూర్చుంటే క్రిందమీద కన్పించటంలా
వా అంతా మీకుమల్లెనే అనుకుంటారండి
శా ఆఁ ఆఁ (పట్టుకొని కొట్టబోతాడు ఎడమవైపునుండి కోటాయి వస్తాడు శాస్త్రి వాసుని వదలివేస్తాడు కోటాయి వాసుని పట్టుకుంటాడు) ఆఁ ఆఁ వాణ్నెలా అంటుకోవడమే

వా అంటుంటే సామ్యం పోయింది

కో శాస్త్రిగారూ! ఎందుకండీ చిట్టబ్బాయిగారిని కొడతారు?

శా మళ్లీ మాట్లాడితే పాతివేస్తాను

కో అంతపనే

వా, మరేమిటనుకున్నావ్ అంతా చచ్చాక పాతిపెట్టుతుంటే ఈయన బతికుండగానే పాతిపెడతారు

శా చూశావా! ఎలా కూస్తున్నాడో!

కో మీరు కోతలు కోస్తుంటే ఎవరైనా కూస్తుంటారు

శా ఓరి పెద్దమ్మ ఏమీ చేయలేని దద్దమ్మననుకుంటావ్!

కో నోరు మంచిదికాపోతే నీరులాగా పుట్టకు బాబూ

శా పొట్టపొడిస్తే అక్షరపుముక్క లేనివాడవు నీవు నాకు నీతులు చెప్పేవాడివా?

వా ఈ కాలంలో అదే మీ కలికాలంలో చదువుకున్న వారికంటె చాకలివాడుమేలు అన్నారు

శా చదువురాని మొద్దు కదలలేని ఎద్దు అన్నారు

కో కదలకుండా మెదలకుండా ఉంటే ఏగొడవా లేదుగా

శా ఇప్పుడు కదిలి ఏంచేస్తున్నారోయ్?

కో కొంపలు ఆర్పుతున్నారు

వా కొంపలార్పటం మంచిదేగా

కో కాలేకొంపలు ఆర్పటం మంచిదే కాని కూడే కొంపలు ఆర్పడానికి సిద్ధమయి.

శా, ముందు నీ కొంపకాలింది ఆ పాటుపడిట యోచు కోరా చటూ

గో ఆఁ
శా మీ ఆవిడ ఈపాటికి ఎగిరిపోయి ఉంటుందేమో
గో ఆ
శా ఈ సిసింద్రీగాడి అన్న మీకొంపకే వెళ్లాడు
గో ఆ
శా మీ సీమటపాకాయగాడు నీకోసం ఊరంతా గాలిస్తున్నాడురా
గో , లచ్చి (వాసుని ఎత్తుకుని కుడివైపుకు వెళతాడు)
శా ఆఁ ఆఁ అ శూద్రుణ్ని అలా తీసుకుపోవడమే
ఓహో! కాలం మారిందిగా నా మొహం కాలం
ఏం మారింది? మనుష్యుల మనసులు మారాయి
గాని (పొడుంపీల్చి) అయినా ఎవడెట్లాచస్తే నా
కెందుకు ?
(పెచ్చివాడు నవ్వుకుంటూ కుడివైపునుండి వసాడు)
పి (అహ్హాహ్హా) ఎవడెట్లా చచ్చినా నీకేమీ లేదూ? మరి
నివు ఛస్తే
శా నేను ఛస్తే చావను
పి దేవతలు తాగే అమృతం తాగావా?
శా నిత్యం దైవసాన్నిధ్యంలో కాలం గడుపుతున్నాను
పి దేవుని పేరు చెప్పుకుని ఆయన సొమ్ముని స్వాహా
చేస్తున్నావ్ (అహ్హాహ్హా) ఒక్కమాటడుగుతాను
నిజం చెబుతావా?
శా అబద్ధం ఆడటం నా ఇంటావంటాకాని, మా వంశ
ములోకాని లేనేలేదు

పి అవును అప్పుడు హాస్పిటల్‌కు వచ్చావు కదా ఇంతకూ సంగతి ఏమంటుంది?

శా ఇంకా తిరిగి మూడుసార్లు గర్భం వచ్చింది

పి మీకేనా? (అహాహా) మూడుసార్లు గర్భం పోయింది

శా నాకు తెలియదు గర్భం పోయింది కదా ఆవిడకు డాక్టర్‌నడిగితే బలహీనమన్నారు

పి కాదు బలహీనము కాదు

శా మరి?

పి నీవుచేసే పాపం మీ ఆవిడ అనుభవిస్తోంది నీకు తెలుసా? పాపం చేసింది నేను పిల్లలనుకంది మా ఆవిడ కష్టాలను అనుభవిస్తోంది పిల్లలు ఇంతకూ మీకు పెళ్ళయి ఎంతకాలమయ్యింది?

శా పదిసంవత్సరాలయింది

పి నాకు పెళ్ళయినపదిసంవత్సరాలలో పదిమందినికన్నాను

శా కష్టపడి కృషిచేసి సంవత్సరానికి ఒక్కరు గొప్పైన కన్నావన్నమాట పుణ్యాత్ముడివి

పి అయితే నీవు పాపాత్ముడవన్న మాట (అహ్హాహా) అందుకే నీకు పిల్లలు లేరు

శా పిల్లలు వద్దనే కనలేదు

పి అయితే పెళ్లాం ఉసురు కట్టుకుంటున్నావన్న మాట

శా అలాంటిదేమీ లేదు

పి అయినా నీకు పిల్లలు లేరంటే నీవు మామూలు పాపివి కాదు గుడిని గుళ్ళోలింగాన్నికూడా మింగే మహాపాపివి (అహాహా)

నా   పదిమంది పిల్లలను కని పెళ్ళాం చచ్చిపోతే పిచ్చివాడ
వయిన చచ్చు సన్నాసివి నీవుకూడా నీతులు వల్లిస్తు
న్నావన్నమాట కలికాలం (అంటూ కసిపై పుకు
వెళతాడు)

పి   నిజమే నేను పిచ్చివాణ్ని పిచ్చివాణ్ని పిచ్చివాణ్ని
(అహాహా) నా పెళ్ళాం శాంత చచ్చిపోయింది ఆమె
చచ్చిపోలేదు నేను చంపేశాను నా పెళ్ళాం
శాంతను నేనే చేతులారా చంపివేశాను (అహాహా)
నేనెక్కడనుండి వస్తున్నానో తెలుసా? పిచ్చి హాస్ప
టల్ నుండి కదూ! కాదు మామూలు హాస్పటల్
నుండే గవర్నమెంటు హాస్పటల్ నుండే మా ఆవి
డకు తొమ్మిదవ కాన్పు నాకు పిల్లలెంతమందో
తెలుసా? పదిమంది దశావతారాలు ఆ తరువాత
పదకొండవ అవతారం అదే దరిద్రావతారం పిచ్చి
అవతారం నేను ఎత్తాను [అహ్హాహా] ఏయ్! నేను
పిచ్చివాణ్ణనుకన్నారా? కాను పిల్లలు కావాలని
కన్నాను కష్టపడి కన్నాను ఎందుకనో తెలుసా?
తాత ముత్తాతల సంతోషంకోసం అమ్మా నాన్నల
ఆనందంకోసం కన్నాను ఆపరేషన్ పాపమని పెద్దలు
చెబితే నిజమేనని నమ్మాను చిల్లిగవ్వ ఆస్తిలేని
నా కన్న పిల్లలె ఆస్తిపాస్తులుగా అండగా నిలబడతారని
నా అనేవారు పదిమంది ఉంటే మంచిదని కలలు
కన్నాను పిల్లలను కన్నాను నా ఆశలన్నీ నిరాశ
లయ్యాయి నా కాంక్షలన్నీ కరిగిపోయాయి

కొవ్వొత్తివలె కాను గో ఆడ కవ్పల్లలను కని కళ్లు మూసింది నా భార్య శాంత శాంతా! శాంతా! వెళ్ళిపోగూవా శాంతా! నాలో అశాంతిని లేపి శాంతంగా వెళ్ళిపోయావా శాంతా? హృదయానికి హృదయమైన నా భార్య శాంత నన్ను శాశ్వతంగా విడిచి వెళ్ళిపోయింది ప్రాణానికి ప్రాణమైన నా భార్య శాంత నన్ను ఒంటరివాణ్ని చేసి వెళ్ళిపోయింది శాంతా! అదిగో నా భార్య శాంత మంటల్లోపడి మండిపోతోంది శాంతా! నేనూ వస్తున్నాను శాంతా! నీతోపాటు నేను వస్తాను శాంతా! వద్దు అవును వద్దన్నావు కదూ! పిల్లలను కనిపెట్టుకుని ఉండమని చెప్పావుకదూ? శాంతా! నీవు కన్న కవలపిల్లలు నీవు కన్నుమూసిన వెంటనే కెవ్వున కేక వేసి కన్నుమూసారు వాళ్లు నీతో నేవచ్చారా శాంతా! వాళ్ళను నీవు జాగ్రత్తగా చూడు మరి మిగిలిన నా ఎనిమిదిమంది పిల్లలు ఏరీ? ఎక్కడా? ఎక్కడు న్నారు? (అహహా) [పిచ్చివాడు ఎడమవైపుకు వెడుతుంటే ఎడమవైపునుండి దాసు వస్తాడు]

దా ఏడీ మా నాన్న! ఏడి ఎక్కడున్నాడు? నాన్నా! నాన్నా! (కుడివైపునుండి వాసు వస్తాడు) ఏ సూ! మా నాన్న కనిపించాడా?

వా దాసూ మీనాన్న మా అన్నయ్య మీ ఇంటిదగ్గర ఉన్నారు

దా నీకెలా తెలుసు?

వా నేను మీయింటిదగ్గరనుంచే వస్తున్నా
దా ఆఁ ఈసంగతి మీనాన్నకు తెలిస్తే ఇంకేమైనా ఉందా !
వా ఏం ఏంచేస్తాఉ ?
దా చావచితకొట్టడతారు
వా ఏం ఎంకుకు ?
దా మా మాలవాళ్ళను అంటుకోకొ ఎద్దంటారుగా
వా అంటుకుంటే ఏం మీరు మనుష్యులుకాదా
దా అనేగా మీ నాన్నగారి ఉద్దేశ్యం
వా అయినా మా నాన్నకూడా ఇదివరకటిలాగా మొండి పట్టుదలగా లేను ఉన్నా లాభంలేదని తెలుసు కన్నారు
దా ఇంతకూ మా అమ్మకు ఎలావుంది వాసూ ! మా అమ్మ బతుకుతుందా వాసూ !
వా మీ అమ్మకు ఏం ఫర్వాలేదని డాక్టరుగారు చెప్పారు
దా డాక్టరుగారా !
వా ఉన్నయ్య గూడెంలో కలరా ఉందని పాలెంలో మశూచి ఉందని గవర్నమెంటు డాక్టరుగారికి కబురు చేశారుగా
దా అవును ప్రొద్దున్నే కబురుచుశారు
వా డాక్టరు, వారి సిబ్బంది హెల్తు ఆఫీసరు వాళసిబ్బంది అంతా వచ్చారు ఇంకేమీ భయం లేదు అంటు రోగాలను అంతం చేస్తారు అసలు అంటురోగాలంటే ఏమిటో చెప్పు ?

దా రోగి శరీరమునుండి సూక్ష్మజీవులు ఎదుటకు వచ్చి ఇతరుల శరీరములందు ప్రవేశించి రోగములను వ్యాపింప చేయుట

వా గవదబిళ్ళలు కన్ను కలకలు

దా మహామారి, నారికురుపు

వా సన్నిపాత జ్వరము మన్యపు జ్వరము

దా , గజ్జి క్షయ

వా కలరా, తామర

దా మశూచి విషూచి

వా పొంగు ప్లేగు

దా చిడుము, చుండు

వా ఇవన్నీ అంటురోగాలే దాదూ! సూక్ష్మజీవులు మన కంటికి కన్పించవట

దా కంటికి కన్పించకపోతే ఎలా చూశారూ

వా పెద్దపెద్ద శాస్త్రవేత్తలు సూక్ష్మదర్శిని అను యంత్రాన్ని కనిపెట్టారట దానిలో సూక్ష్మజీవులు పెద్దగా కనిపిస్తాయట

దా అవసలు ఎక్కడుంటాయి

వా చెడుగాలిలోను, మురికినీటిలోను, కల్మష పదార్థాల లోను ఉంటాయి

దా అయితే శుభ్రమైన గాలి, మంచినీరు శుచియైన పదార్థాలు కావాలన్నమాట

వా అంతేగాదు ఇంటినీ వంటినీ శుభ్రముగా ఉంచుకోవాలి

దా అంటే

వా సూర్యుని వెలుతురు నీకు తగలాలి, చక్కని ఎట్టలు నీవు తగిలించుకోవాలి

దా ప్రస్తుతం బాధపడేవారి గతి

వా వారి స్థితినిబట్టి తగినంత జాగ్రత్త తీసుకోవాలి

దా తప్పకుండాను

వా నీటిని మరుగకాచి త్రాగాలి త్రాగించాలి

దా అంటురోగులకు దూరముగా ఉండాలి, ఉంచాలి

వా టీకాలు, సూదిమందులు వేయించుకోవాలి వేయించాలి

దా దురభ్యాసాలకు లోనుకాకూడదు కానీయకూడదు

వా ఈగలను, దోమలను నిర్మూలించడానికి మురికి గుంటలలోను నిలువనీటిలోను ఫినాయిల్ చల్లాలి

దా తోక ఝాడిస్తూ క్రిములు కైలాసానికి వెళ్తాయి కదూ

వా ఓ! (నవ్వుకుంటూను)

దా ఇవన్నీ నీకెవరు చెప్పారు?

వా ఇంట్లో అమ్మానాన్న చెప్పారు ఎల్లో మాష్టారు చెప్పారు మీ మాష్టారు ఇలాగా చెప్పలేదా!

దా అసలు నేను సరిగా బడికి వెళితే గదా!

వా ఏం, చదువుకోవడం లేదా?

దా ఆఁ ఏం చదువు ఒకపూట స్కూలుకు వెళితే రెండో పూట మానివేయడం

వా పొద్దుకు మానడం! ప్రతిరోజూ స్కూలుకు వెళ్ళరాదూ!

దా ఆగుంది కూలికి వెళ్ళకపోతే కనుపుకాలిపోతుంది కడుపు చేతోపట్టుకొని అమ్మా ఆకలి, నాన్నా ఆకలి అమ్మా, నాన్నా ఆకలి ఆకలి' అంటూ బొచ్చె తీసుకొని బిచ్చమెత్తుకోవాలి

వా, మీనాన్న సంపాయిస్తున్నాడుగా

దా మా నాన్న సంపాదించింది మా నాన్న తాగుడుకే చాలదు మరి అమ్మ, అయిదుగురు చెల్లాయిలు పస్తులతో మాడి చావవలసిందే పైగా ఊరంతా అప్పులు తిప్పలుపడి సంపాదించకపోతే ఎలా చెప్పు?

వా మీ అమ్మస్థితిని చూచినతర్వాత మీ నాన్నకు చక్కటి బుద్ధివచ్చింది అన్నయ్యకూడా నచ్చ చెప్పాడు ఇంకెప్పుడూ తాగనని, ప్రతిపైసా కూడ బెడతానని పిల్లలమీద ఒట్టువేసి చెప్పాడు

దా అయితే నేనుకూడా చదువుకుంటాను.

వా నీలాంటి బడి ఈడుగల పిల్లలందరినీ బళ్ళోకి పంపే ఏర్పాటు అన్నయ్య చేస్తూవున్నారు పిల్లలందరను అక్కడకు తీసుకురమ్మన్నారు టీకాలు వేయించుతారట

దా అయితే అందరినీ తీసుకుని వెళదాం పద

వా అలాగే గా వెళదాం (ఇద్దరూ కుడివైపుకు వెళుతూ ఉండగా శాస్త్రి కుడివైపునుండి నెత్తిన చెంగు వేసుకుని వస్తాడు)

వా దా నమస్కారమండి శాస్త్రిగారూ!

శా (మాట్లాడకుండా వస్తుంటాడు)

వా నెత్తిన చెంగు వేసుకున్నారే ?
దా నెత్తురుచుక్క ముఖాన ఉన్నట్లు లేదే ?
శా మీ అన్నయ్య పూనుకుంటే నెత్తిన చెంగేమిటి ? చేతికి చెంబేవస్తుంది
దా 'భవతీ భిక్షాందేహి ! మాదాకవళం' అని అడుక్కోవడానికా?
వా ఆ పనిమాత్రం జరగదు
దా ఏం ? ఎందుకని ?
వా దేవునిమాన్యం ఉందిగా
శా ఇంకెక్కడి దేవునిమాన్యం ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లు ఇదిగో పెలిగ్రాం వచ్చింది
దా అయినా పిల్లా పాప లేని మీరు ఆస్తి కావాలనుకోవడం ఎందుకండి ?
శా ఇంతకాలం దేవునికిదయ కలగకపోతుందా వంశోద్ధారకుడు ఒకడు ఉద్భవించకపోతాడా అని అనుకున్నాను.
వా మరి ఇప్పుడు ?
శా అలాంటి ఆశ కనుచూపుమేరలో కన్పించటం లేదు
దా ఏం, ఎందుకని ?
శా నా పెళ్లాంకి గర్భిణీ పోవడం ఇది నాలుగవసారి గర్భిణీ పోతేపోయింది పెద్దప్రాణానికే ముప్పు వచ్చేటట్లుంది
వా , అని కబుర్లు చెబుతూ కాలయాపన చేస్తున్నారా ?
శా మరేం చేయమంటారు ?

దా వెంటనే డాక్టరుగారిని తీసుకురండి

శా దారి డొంకా లేని మనవూరికి ఏ డాక్టరొస్తాడు? ఇప్పుడొస్తాడా? పైగా కలరా, మశూచిలు శివ తాండవం చేస్తూ వుంటే ఎవడొస్తాడు

దా డబ్బు గుప్పితే ఎవడైనా వస్తాడు

శా డబ్బుకోసం ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకని ఎవడొస్తాడు?

వా ప్రాణాలుపోయినా డబ్బు కావాలనే మీబోటి వాడెవడైనా ఉండకపోతాడా?

దా పోనీ డబ్బులేకుండా వచ్చిన డాక్టరును తీసుకొని వెళదాం పదండి

శా డబ్బులేకుండానా?

వా అవును పాలెంలో మా ఇంటిదగ్గర మా అమ్మగారు మందు ఇస్తున్నారట వెళదాం పదండి,

శా ఎక్కడికి?

దా మాలగూడెం

శా దాసూ! ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా?

దా మీసంగతి మాకు బాగా తెలుసు ముందు పదండి

శా మాలకులంలో పుట్టిన మీ అమ్మను అంటుకున్న ఆ చేత్తో ఘాట్రు। బ్రాహ్మణవంశంలో పుట్టిన మా ఆవిడను అంటుకోవడమా అపచారము ఘోర అపచారము మా పితృపాదులకు ఘోర అన్యాయం చేసినవాడనవుతాను

వా ఆగాదిమండి ఎచ్చే అంటరానితనాన్ని మనసులో

పెట్టుకొని ప్రస్తుతం ప్రాణంపోయేవారి సంగతిని మరచిపోవటం మంచిదంటారా?

శా: వాసూ!

దా: పిల్లలు లేనివాళ్ళు ఉన్న పెళ్ళాన్నికూడా పోగొట్టుకుంటారా?

శా: దాసూ!

నా: ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు

శా: వాసూ!

దా: అప్పుడు వానరాకడ ప్రాణంపోకడ తెలియదన్నారు

శా: దాసూ! వెళదాం పద మాలగూడెం మీ యింటికి వెళదాంపద (శాస్త్రి దాసు వాసుల భుజములపై చేతులువేసి నడిపై పుకు వెళతారు పిచ్చివాడు ఎడమవైపునుండి వస్తాడు)

పి: (అహ్హాహా) నా ఎనుబంగురు పుత్రరత్నాలు మంచి పొజిషన్లోనే ఉన్నారు తల్లిదండ్రుల పరువు ప్రతిష్ఠలను పెంచుతున్నారు పెద్దవాడు పేకాటలో పెద్ద పేరు ప్రస్తుతం జైలులో ఇనుప కటకటాలను లెక్కపెడుతున్నాడు, రెండవవాడు రోడ్ సైడ్ రోమియో ఆడపిల్లలను వేటాడుతున్నాడు ప్రస్తుతం హాస్పటల్లో ట్రీట్మెంట్ పొందుతున్నాడు ఆ తర్వాత ఒకడు బూట్ పాలిష్ ఇంకొకడు నెత్తికి పాలిష్ ఒకడు క్లబ్బుల్లో ఘాటుగావున్న నాటుసారా ఒకటే తాగుడు విశ్రాంతిలేని తాగుడు ఇంకొకడు కాఫీ హోటల్లో కప్పులు కడగటం అన్న వ్యాపారముచంద్రా

అని అడగటం ఏతవవాడు వాడిజీవితాన్ని సినిమా హాల్సుకు అంకితం చేశాడు కొత్తసినిమా వచ్చిందంటే క్యూలో నిలబడి టిక్కెట్లను కొని బ్లాకుగా అమ్మి జీవితాన్ని గడుపుకుంటున్నాడు వాడి ప్రపంచమే వేరు సినిమా ప్రపంచం ఇక ఆఖరివాడు అంటే అష్టమివాడు అమావాశ్య ఆదివారం అర్ధరాత్రి పన్నెండు గంటలకు పుట్టాడు అఖండుడు అమోఘ హస్తలాఘవం కలవాడు పిక్ పాకెట్ అంటే జేబులు కొట్టడంలో అందెవేసిన చెయ్యి (అహ్హాహ్హా) చదువు విషయంలో మావాళ్ళు అష్టదిగ్గజాలు ఒక్కరికీ పట్టుపడితే అక్షరమ్ముక్క లేదు (మాటలు వింటూ రామయ్య వస్తూఉంటాడు) అసలు అ, ఆ లు రావడానికి బడిలోనికి నేను పంపిస్తే కదా అర్ధరాత్రివరకు నేను ఫ్యాక్టరీలో చాకిరీచేసి ఇంటికి వచ్చేసరికి వాళ్లు నిద్రపోవడం - గింజెడు చీకటిని నెత్తినవేసుకుని బయటకు పోయేసరికి వాళ్లు లేవకపోవడం - నాకు నిదచాలక కళ్లు చింతనిప్పుల్లా ఎర్రగా ఉంటే త్రాగుబోతునని ఆడిపోసుకుంది ఈ సమాజం అది నిజమేనని నమ్మారు ఆప్తులు నాతో బంధాలను తెగత్రెంచుకున్నారు ఆత్మీయులు (రామయ్య ఎడమవైపునుండి వస్తాడు)

రా: ఎవరు ఎలా అనుకున్నా ఎవరు నీతో బంధాలను తెంచుకున్నా నీ భార్యమాత్రం నిన్ను గౌరవించిందిగా

పి గౌరవించడమే కాదు దైవంగా పూజించింది అయినా భార్యగా ఆమె ఏం సుఖం అనుభవించింది అనేక కష్టాలను అనుభవించింది ప్రతిసంవత్సరం ఒక కాన్పు అనారోగ్యంతో అమితబాధను అనుభవించింది ఒక్కనాడు కూడా ఉల్లాసంగా మాట్లాడలేదు ఉత్సాహంగా తిరగలేదు

రా ఆమె అనారోగ్యానికి కారణం ఎవరు ?

పి , నేను

రా ఆమె చావుకు కారకులెవ్వరు ?

పి నేనే

రా కాదు

పి మరి ?

రా కాలం తీరిపోయింది ఆమె వెళ్ళిపోయింది

పి కాదు

రా మరి?

పి నా పాపం పండిపోయింది ఆ పుణ్యవతి వెళ్ళిపోయింది

రా అంత పుణ్యవతి అయితే ముగ్గురుపిల్లల తరువాత ఆపరేషన్ చేయించుకుంటే బాగుండేదిగా

పి ఆపరేషన్ చేయించుకుంటానని అనేకసార్లు అడిగింది

రా అయినా నీవు అంగీకరించలేదు

పి , ఆపరేషన్ చేయించుకోండి అని నత్తిగోరు బాముకుంది

రా ఆమె మాటను నీవు ఆచరించలేదు

పి కానీ నా ప్రతిమాటను తుచ తప్పకుండా ఆమె ఆచరించింది అంతేకాదు అన్నివిషయాల్లో చేదోడు

వాన్నా — ఇది పేలుగల [illegible] దరిద
లంత [illegible] ఇంతో ఏవామా [illegible] నిద్ర
[illegible] తిండి [illegible] పండువంటమాట
అంటే [illegible] విషాదం
తప్ప ఎకోకమే ఎరుగము ఏకి [illegible] ఏవాళ్ళు
[illegible] పతిఫలం [illegible], చాలీ
చాలని జీతంతో మందులకని మాకులకని సరిచేసుకో
లేక పతమతమయ్యాం చన్నీళ్ళకు వేడినీళ్ళు తోడు
వ్వట్లు ఏదో ఒక చేతిపనిచేసి కూడబెట్టేది అలాంటి
నా భాగ్య శాంతను నేను దక్కించుకోలేకపోయాను
అమె నేనే నా చేతులారా చంపివేశాను నేను
హంతకుణ్ని భార్యను చంపుకున్న పాపిష్ఠివాణ్ణి

నా: [illegible] బాధపడినా ఇప్పుడు వాళ్ళు వస్తారా [illegible]
[illegible]

పి: నిజమే [illegible] పదలి
వెళ్ళిన దగ్గరనుండి మతి చలించి పిచ్చివాణ్ణయి
పోయాను ఇప్పుడే నాకు తెలివి వచ్చింది శాంతా!
నేనీ భయంకర ఒంటరిజీవితాన్ని భరించలేను పిల్లలు
కూడా అండగా లేరు దిక్కులేని పక్షుల్లా చెట్టు
కొకరు పుట్టకొకరు అయ్యారు ఒక్కబిడ్డకూడా
ఆప్యాయంగా నన్ను నాన్నా నాన్నా అని పిలిచి
ఆదరించే స్థితిలో లేరు

శా: అవును తల్లిదండ్రుల సంరక్షణలో లేని పిల్లలగతి ఇంతే
పిల్లలను కనగానే సరిపోదు వాళ్ళను సరియైన వాళ్ళ

వరణంలో సక్రమమార్గంలో కఠినశిక్షణతో పెంచి పెద్దచేసి విద్యాబుద్ధులు చెప్పించి భావిపౌరులుగా తీర్చిదిద్దాలి. లేకపోతే కాలేకడుపే వారిని వక్ర మార్గానికి ఈడ్చుకపోతుంది. వారిలో మానవత్వం మాయమై రాక్షసత్వం రభసచేస్తుంది. వారే సంఘవిద్రోహులౌతారు. ధనికవర్గాన్ని నాశనం చేయాలనే నినాదాలతో దోపిడిలు దొంగతనాలు సాగిస్తారు. అందుకే పథకం లేకుండా పిల్లలను కంటే సమాజంలో అరాచకశక్తులు సృష్టించబడతవన్న మాటే. అందుకే ప్రభుత్వపు ఎర్రత్రికోణపు గుర్తును గౌరవించాలి.

౬ యువకులు ఉత్సాహంగా ముందుకు రండి. తాత్కాలిక మూఢనమ్మకాలను విడనాడండి. దేశ పరిస్థితులను పరిశీలించండి. ప్రజలలోగల చైతన్యాన్ని మేల్కొలపండి. జనాభా పెరుగుదలను అరికట్టండి. దేశాన్ని దారిద్ర్యంనుండి తొలగించాలంటే, కుటుంబ నియంత్రణ అంటే ఫ్యామిలీ ప్లానింగు అమలుజరపండి. నాలాగా మీరుకూడా భార్యల బాధలకు వాళ్ళ చావులకు కారణం కావద్దు. శాంతా వస్తున్నాను శాంతా! నీవులేని నా జీవితం వృథా! నీవు నన్ను విడిచివెళ్ళినది మొదలు అన్నపానీయాలు విసర్జించాను. వీధులలో భికారిలా తిరిగాను. కాళ్లు తేలిపోతున్నాయి. కళ్లు తూలిపోతున్నాయి. శాంతా! ఆఖరిక్షణాలు ఆసన్నమయినాయి. నిన్ను చేరుకునే

మనుగక్షణం సమీపించింది శాంతా! శాంతా! శాంతా! (క్రింద పడిపోతాడు)

[వెనుకనుండి పాట]

సా॥ కూలేనా! నిరుపేదా!
తీరెనా! నేటితో ధరపై నీ ఋణం
ముగిసెనా నీ యీ విషాద గాథ

పా॥ నిరుపేదల బ్రతుకింతే కలగా తెలవారును లే
నావే నడిసంద్రాన కెరటాలలో మునిగెనుగా
ధనధాన్యాలు అందరికీ విధిలిఖితంబింతేనా
విధిలిఖితంబు ఇంతేనా
భారంగా నీ బ్రతుకు ఈక్షణమున ముగిసెనుగా॥కూ॥

(పాట అంతం అవుతుండగా రాఘయ్య శవాన్ని భుజముమీద వేసుకుని కుడివైపుకు వెళ్తాడు. ఎడమ వైపునుండి అయోమయం, గందరగోళం వస్తారు)

గంద ఒరేయ్! అయోమయం!
అయో ఏమిటిరా గందరగోళం?
గంద మన ఉద్యోగాలు ఊడినట్లేనా?
అయో ఏమిటిరా అవి?
గంద తాగుడు, పేకాట
అయో ఆ ఆ ఊడినట్టే మరేంచేద్దామురా?
గంద, వ్యాపారం చేదాం
అయో ఏం వ్యాపారం?

గంద వడ్డీ వ్యాపారం
అయో పెట్టుబడి లేదుగా
గంద నిజమేరోయ్
అయో సారాకొట్టు పెడతాం, మన గూడెంలో వాళ్ళకు ఫ్రెష్ సరుకు సప్లయి చేయవచ్చు ఇక మనవాళ్లు బయటకు వెళ్లే పనేలేదు ఒయటవాళ్ళే ఎగబడి వస్తారు
గంద ఛ! ఛ!
అయో ప్రభుత్వం అందరికీ లైసెన్సులు ఇస్తోందిగా
గంద అయినా వద్దులేరా
అయో ఏం? ఎందుకని?
గంద మళ్ళీ మనం తాగటం మొదలెడతాం ఒళ్లు గుల్ల ఇల్లు గుల్ల అవటమే కాకుండా తాగేవాళ్ళ అనేక కుటుంబాలనుకూడా నాశనం చేసినవాళ్లము అవుతాము
అయో నిజమే ఇకనుంచీ ఎవరూ తాగకూడదని ప్రచారం చేద్దాం
గంద అని తడి ఆరకుండా తాగేవాడి దగ్గర చెప్పు వళ్ళు హూనంచేసి కీళ్లు తీసేస్తాడు
అయో అప్పుడు హాయిగా 'ఓటోణ్ణి బాబూ! బిచ్చమేయండి బాబూ' అని అడుక్కోవచ్చుగా
గంద ఛ, ఛ! ఇంతబతుకు బతికి ఇంటెనకాల చచ్చినట్లు అదేంపనిరా
అయో : మరేంచేదాంరా?

గంద కష్టపడి కూలికెళ్ళొద్దాం

అయ్యో వళ్ళు వంచగలవా అన్ని

గంద , మొక్కల్లో శాస్త్రం పుట్టించినా నెమ్మది నెమ్మదిగా అలవాటై పోతుంది

అయ్యో అయితే ఇక అదే న్యాయం

గంద అదుగో (కూర్చిన్న వైపు చూపిస్తూ) మనవాళ్ళంతా వస్తున్నారు (శేఖర్, సాయి శాస్త్రి దాసు, వాసు రామయ్య వస్తారు)

శే అయ్యోమయం, గంధరగోళం ఏమిటాలోచిస్తున్నారు?

అ ఆలోచించటం అయిపోయింది ఒక నిర్ణయానికికూడా వచ్చాము

శే ఏమిటా నిర్ణయం?

గం రాత్రింబవళ్ళు కష్టపడి పనిచేసి సంపాదించినదానిలో కొంత పొదుపుచేసి మదుపు పెట్టాలనుకున్నాము

శా గంధరగోళం నీవేనా మాట్లాడేది?

అ అవునండి శాస్త్రిలుగారూ! మీరుకూడా మాదిగ గూడెంలో అడుగుపెట్టినట్టున్నారే

శా ఏమోయ్ పెడితే మాలమాదిగలు మనుషులు కాదనుకున్నావా? అసలు మహాత్ముడు ఎవరు! గాంధీ మహాత్ముడు మన జాతిపిత ఏమన్నాడో తెలుసా? మాలమాదిగలే పూలమాలలన్నాడు

గం మరి ఇంతకాలం

శా బుద్ధి గడ్డితింది

అ మరి ఇప్పుడు ?

శే శాస్త్రిగారు మన గ్రామములోని చిన్నపిల్లలకు పగలు, పగలల్లా కాయకష్టంచేసి వచ్చే కష్టజీవులకు రాత్రి పూట చదువు చెప్పాలని ఉబలాటపడుతున్నారు

అ అయితే పలకా బలపం కొనుక్కోమంటారా పంతులు గారూ ?

శా ఆలస్యం అమృతం విషం అన్నారు

గం అవును మీబుద్ధి పెడదారి తొక్కవచ్చు మా బుద్ధిలో పురుగుపుట్టవచ్చు

శా అందుకే తక్షణం కానరా శిష్యా ఈరోజే అక్షరాభ్యాసం

దా మరి మరమరాలు శెనగపప్పు

వా, అంతేనా స్వీట్లు, హాట్లు

శా అవన్నీ అయోమయం, గందరగోళం వంతు నేను మాత్రం దేవుని ఉత్సవంరోజున పాలానికి, గ్రామానికి గూడానికి సంతర్పణచేసి, సహపంక్తి భోజనం పెడతా

వా ఇంతకూ మా పాఠాలు ఎప్పుడు ప్రారంభిస్తారు !

శా రేపు ఉదయం

దా అయితే నేను బాగా చదివి ఇంజినీరునయి దారి, డొంకా లేని మన గ్రామాల్లాంటి గ్రామాలకు చక్కటి ప్రయాణసౌకర్యాలను ఏర్పరచుతా

వా నేను బాగా చదివి డాక్టరునయి అనారోగ్యంతో బాధపడే పేదవారికి ఉచితంగా వైద్యం చేస్తా

అందరు ఆరోగ్య సూత్రాలను అమలుపరిచేటట్లు చూస్తా

డా॰ నేను వెంటవెళ్ళి పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకుంటా

రా॰ నేను అధికపంటను పండించటానికి అనేక ఆధునిక పద్ధతులను అనుసరిస్తాను సెంటీమీటరు స్థలం కూడా వృధాగాపోకుండా రకరకాల ఆహార పదార్థాలను పండిస్తాను గ్రామస్థునుగా, రైతుగా నా విధిని నేను నిర్వహిస్తాను

శే॰ ఇలా ప్రతి ఒక్కరూ గురుతర బాధ్యతలను గురించి శాయశక్తులా తమతమ రంగాలలో అధికోత్పత్తులను ఆర్థిక పరిస్థితులను మెరుగు పరుచుకుంటే గ్రామోద్ధరణ జరుగుతుంది దేశం పురోభివృద్ధి గాంచుతుంది

అ, ఇంతకూ కలరా

శే॰ పట్నంనుంచి వచ్చిన ఆరోగ్యసిబ్బంది ఇంజక్షన్లు ఇచ్చారుగా అదుపులోనికి వచ్చినట్లే

గం॰ మరి మశూచి

శే॰ గవర్నమెంటు హాస్పటల్ సిబ్బంది ఇంజక్షన్లు ఇచ్చారుగా ఉధృతం తగ్గినట్లే

వా॰ ఆరోగ్యమే మహాభాగ్యము

ధా॰ పరిసరాలను శుభ్రపరచండి,

శా॰ నిరక్షరాశత నిర్మూలించండి

డా॰ అంటరానితనం అడుగంటాలి

అ మానవజాతి అంతా ఒక్కటే

గం కుటుంబనియంత్రణ అమలు జరపండి

శ్రే గ్రామోద్ధరణకు ముందుకురండి

(అందరూ కలిసి పాడతారు)

గేయం

లేలెండోయ్ కార్మిక సోదరులూ లేలెండోయ్ కర్షక సోదరులూ
శ్రేయోరాజ్య స్థాపనకోసం దీక్షవహించి రారండోయ్॥లే॥
పరిసరంబుల పరిశుభ్రతకు అంటువ్యాధుల నివారణకును
ప్రజాసేవ పరమావధియంటూ పురోగమించి ముందుకు రండి
అంటరానితన మెక్కడున్నను మంటగలుపగ రారండోయ్
పేదదీపములు చేయగరండి మనోదీపములు వెలిగించండోయ్॥లే॥
కుటుంబనియంత్రణ పథకంబులను వాడవాడలకు తెలుపండోయ్
అధికోత్పత్తిని సాధించంగ అడుగుముందుకు వేయండోయ్
కుల మత జాతి భేదంలేదని మానవజాతి ఒక్కటేనని
గ్రామోద్ధరణ ప్రణాళికలను జయప్రదంబుగ చేయండోయ్॥లే॥

